లాజికల్ డయాగ్రమ్స్-1

పార్ట్-1


ఒక వ్యక్తిలోని తార్కిక శక్తిని, వేగంగా నిర్ణయాలు తీసుకునే శక్తిని పరిశీలించడానికి ఈ ప్రశ్నలు ఎంతగానో తోడ్పడతాయి.

గ్రూప్-2, గ్రూప్-1 ప్రిలిమ్స్, సివిల్స్ తదితర కాంపిటీటివ్ పరీక్షల్లో లాజికల్ డయాగ్రమ్స్‌పై తరచుగా ప్రశ్నలు వస్తున్నాయి.

సాధారణంగా ఈ అంశంలో మూడు కుటుంబాలు ఇస్తారు. అవి ఏమైనా కావచ్చు. ఉదాహరణకు పురుషులు, మహిళలు, ఉద్యోగులు, డాక్టర్లు, నిరక్షరాస్యులు, జంతువులు, పులులు, ఏనుగులు, సహజసంఖ్యలు, సరిసంఖ్యలు మొదలైనవి.


ఇలా ఇచ్చిన మూడు కుటుంబాల మధ్య సంబంధం ఏ విధంగా ఉందో మనం కనుక్కోవాలి. ఇక్కడ ఒక్కో కుటుంబాన్ని ఒక వృత్తం ద్వారా సూచిస్తాం. ఒక కుటుంబం మరో కుటుంబంలో భాగమైనప్పుడు ఒక వృత్తాన్ని మరో వృత్తం లోపల సూచిస్తాం.

1. ఉదాహరణకు ఏనుగులు, జంతువులు అని రెండు కుటుంబాలు ఇచ్చినప్పుడు; ఏనుగులు ఒక కుటుంబం; జంతువులు మరో కుటుంబం. కానీ ఇక్కడ ఏనుగులు అనే కుటుంబం, జంతువులు అనే కుటుంబంలో భాగం కాబట్టి దీనికి సంబంధించిన లాజికల్ డయాగ్రమ్‌ను ఈ విధంగా సూచించవచ్చు.



2. ఏనుగులు, సింహాలు


ఏనుగులు, సింహాలు రెండు వేర్వేరు కుటుంబాలు. ఒక దానికి ఒకటి కలవవు. కాబట్టి దీనిని కింది విధంగా సూచించవచ్చు.



3. మహిళలు, ఉద్యోగులు

మహిళలు ఒక కుటుంబం, ఉద్యోగులు మరో కుటుంబం. మహిళలందరూ ఉద్యోగులు కారు. అదే విధంగా ఉద్యోగులందరూ మహిళలు కారు. కానీ మహిళల్లో కొంతమంది ఉద్యోగులున్నారు, ఉద్యోగులలో కొంతమంది మహిళలున్నారు. కాబట్టి దీనిని కింది చిత్రం ద్వారా సూచించవచ్చు.

- ఇప్పటి వరకు అవగాహన కోసం రెండు కుటుంబాల గురించే తెలుసుకొన్నాం. కానీ పరీక్షల్లో మూడు కుటుంబాలు ఇస్తారు.
- వృత్త పరిమాణాన్ని ఆ కుటుంబ పరిమా ణంతో పోల్చవద్దు. ఉదాహరణకు మగవారు, డాక్టర్లు, కూరగాయలు ఇస్తే పురుషులందరూ డాక్టర్లు కారు, డాక్టర్లందరూ పురుషులు కారు. కానీ పురుషుల్లో కొంత మంది డాక్టర్లుంటారు, అలాగే డాక్టర్లలో కొంత మంది పురుషులుం టారు. డాక్టర్లు, పురుషులు అనే రెండు కుటుం బాలకు సంబంధం లేని మరో కుటుంబం కూరగాయలు. వీటిని కింది చిత్రం ద్వారా చూపించవచ్చు.




పురుషులు, డాక్టర్లను సూచించే వృత్తాలతో పోలిస్తే కూరగాయలను సూచించే వృత్తం చిన్నదిగా ఉంది. అంతమాత్రాన ఈ కుటుంబ పరిమాణం తక్కువ అనుకోవద్దు.


- మూడు కుటుంబాలు ఇచ్చినప్పుడు వాటి మధ్య ఉన్న సంబంధాన్ని ముందుగా కనుక్కోవాలి. ఏది ఎందులో భాగం, ఏయే కుటుంబాలు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉన్నాయనే విషయాలు తెలుసుకోవాలి. వాటి కింద ఇచ్చిన చిత్రాల్లో సరైన దానిని గుర్తించాలి.

కొన్ని ఉదాహరణలు


సూచనలు : కింద ఐదు లాజికల్ చిత్రాలు ఉన్నాయి. వాటి కింద ఇచ్చిన పదాలు లేదా కుటుం బాల మధ్య ఏ సంబంధం ఉందో కనుక్కొని దానికి సరైన చిత్రాన్ని గుర్తించండి. (వృత్త పరిమాణం, ఆ పదాలు లేదా కుటుంబాల పరిమాణాన్ని సూచించదు.)

(ఎ) (బి)







(సి)



(డి)




(ఇ)



1)జంతువులు, కుక్కలు, పిల్లులు

కుక్కలు, పిల్లులు రెండూ జంతువుల్లో భాగమే. కానీ ఈ రెండు వేర్వేరు జాతులు.


కాబట్టి సమాధానం (ఎ)



2)సాధు జంతువులు, కుక్కలు, పిల్లులు

కుక్కలు, పిల్లులన్నీ సాధుజంతువులు కావు. కుక్కల్లో కొన్ని మాత్రమే సాధు జంతువులు. అలాగే పిల్లుల్లో కొన్ని మాత్రమే సాధు జంతువులు. కుక్కలు, పిల్లులు వేర్వేరు కుటుంబాలు.

కాబట్టి సమాధానం (సి)




3)క్రికెట్ ఆటగాళ్లు, టెన్నిస్ అభిమానులు, విద్యార్థులు.

క్రికెట్ ఆటగాళ్లలో కొంతమంది టెన్నిస్ అభిమానులు ఉంటారు, విద్యార్థులుంటారు.

టెన్నిస్ అభిమానుల్లో కొంతమంది క్రికెట్ ఆటగాళ్లు ఉంటారు, విద్యార్థులుంటారు.


సమాధానం (ఇ)



4)రాజకీయనాయకులు, ఉద్యోగులు, చిన్నపిల్లలు

పై మూడు కూడా ఒకదానికి ఒకటి సంబంధం లేనివి.


కాబట్టి సమాధానం (డి)



5)కూరగాయలు, బీరకాయలు, పాలకూర

బీరకాయలు కూరగాయల్లో భాగం. పాలకూర ఈ రెండింటికి సంబంధం లేనిది.


కాబట్టి సమాధానం (బి)



6)పాలు, నీరు, ద్రవ పదార్థాలు

పాలు, నీరు రెండూ కూడా ద్రవ పదార్థాల్లో భాగమే. కానీ పాలు, నీరు అనేవి రెండు వేర్వేరు.


కాబట్టి సమాధానం (ఎ)



7)తండ్రులు, ఉపాధ్యాయులు, నిరక్షరాస్యులు

ఉపాధ్యాయులలో కొంతమంది తండ్రులు. అదే విధంగా నిరక్షరాస్యుల్లో కొంతమంది తండ్రులు. కానీ ఉపాధ్యాయులు, నిరక్షరా స్యులు అనేవి ఒకదానికొకటి సంబంధం లేనివి.


కాబట్టి సమాధానం (సి)



8)ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, న్యూఢిల్లీ

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లో భాగం. కానీ న్యూఢిల్లీ ఈ రెండింటికి సంబంధం లేనిది.

కాబట్టి సమాధానం (బి)



9)ద్విచక్ర వాహనాలు, కార్లు, రైళ్లు

మూడూ కూడా ఒకదానికొకటి సంబంధం లేనివి. కాబట్టి సమాధానం (డి)

